JSC-1-TE

# క్రీస్తు న్యాయ సింహాసనం ఎదుట మనం పొందగలిగే లేక పోగొట్టుకునే బహుమానములు. కార్యక్రమం -1.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: ___:** మనమందరం క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ప్రత్యేక్షం కావలెయునని బైబిలు గ్రంథం క్రైస్తవులకు చెబుతున్నది. ఐతే ఈ తీర్పు వలన ప్రయోజనమేమిటి? యేసు మన పాపములకు పూర్తి పరిహారం చెల్లించాడని బైబిలులో వ్రాయబడి ఉన్నది కదా?

అలాగైతే, ఎందుకు క్రైస్తవుల కింకను తీర్పు జరుగుతున్నది? ఈ న్యాయ తీర్పుకు రక్షణకు ఎలాంటి సంబంధం లేదు. రక్షణ దేవుడు మనకిచ్చే ఉచిత వరం. మనం క్రీస్తును అంగీకరించిన వెంటనే రక్షణ మనకు లభిస్తుంది.

క్రీస్తు మనల్ని రక్షించిన తరువాత మనం ఎలా జీవించామనే అంశాన్ని ఈ న్యాయ పీఠం పరిశీలిస్తుంది. క్రీస్తు కొరకు మనం చేసిన పనులన్నీ ఇక్కడ క్షుణ్ణంగా పరిశీలించబడును.

ఐతే క్రీస్తు న్యాయ పీఠం ఎదుట మనం కన్నీరు కారుస్తామా? పరలోకంలో నిత్యకాలానికి మనం స్థానాన్ని నిరీక్షించే బహుమతులను, ఘనతను, ప్రత్యేకతలను పోగొట్టుకుంటామా?

బైబులు ఆధారంగా ఈ ప్రశ్నలకు జావాబుల నివ్వడానికి నేడు మన అతిధిగా, చికాగో, ఇల్లెనియసు లోని మూడి సంఘ కాపరియైన డా. ఎర్విన్ లుట్సర్ వచ్చారు. అందరూ మాతో కలుసుకోండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్: ___:** స్వాగతం. మీలో అనేకులు క్రీస్తు విశ్వాసులని తెలుసు మనం చనిపోయిన తర్వాత యేసు క్రీస్తు న్యాయ పీఠం ఎదుట నిల్చుంటామని బైబిలు చెబుతున్నది. ఈ న్యాయ తీర్పు ఏమిటి?

మంచిది. మూడి సంఘు సీనియర్ పాస్టర్ డా. ఎర్విస్ లుట్సర్ తో నేను జరిపిన సంభాషణను మీరు కూడా వినాలని ఆహ్వానిస్తున్నాను. ఈ ప్రశ్నకు జావాబు చెబుతున్నాడు. వినండి.

**డా. ఎర్విస్ లట్జేర్. :** చూడండి జాస్! ఇది నిజంగా చాలా గొప్ప సత్యం, న్యాయ పీఠం ఎదుట మనం నిల్చుని క్రీస్తు కనుల్లోకి చూస్తున్నామని ఊహించుకోండి. మనం చేసిన పనులన్నిటి తప్పు ఒప్పులను ఆయన బేరీజువేసి పరిశీలిస్తాడు. మనం యేసు క్రీస్తు న్యాయ పీఠం ఎదుట నిల్చుంటామని బైబిలు గ్రంథం చెప్పడములోని కచ్చితమైన ఉద్దేశం ఇదే. దీనికి సరైన గ్రీకు పదం, బీమా. దీనికి కారణం, ఎత్తుగా నిర్మించబడిన వేదికపైన ఆకాలంలో గ్రీకులు, రోమనులు నిల్చునే వారు పందేలలో, పోటీలలో గెలిచిన వారికి, న్యాయాధిపతులు పతకాల నిచ్చి గౌరవించేవారు.

అపోస్తలుడు పౌలు, రెండవ కొరింథీ ఐదవ అధ్యాయంలో “మన మందరము క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యేక్షము కావలయునని” కచ్చితముగా వ్రాసాడు.

అతడు క్రైస్తవులను గురించి చెబుతున్నారు. తన గురించి చెబుతున్నాడు. మనందరిని గురించి చెబుతున్నాడు. యేసు మన పాపముల కొరకు మరనించినందున, మనం ఎలాంటి న్యాయ పరీక్ష లేకుండా నేరుగా పరలోకం వెళ్లిపోవచ్చునని పలువురు క్రైస్తవులు తలుస్తున్నారు. మనలో ఒక్కొక్కరిని యేసు క్రీస్తు పరిశీలిస్తాడని బైబిలు స్పష్టంగా చెబుతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: :** క్రైస్తవులమైన మన సిలువను యేసు క్రీస్తు నిర్ణయించబోతున్నట్లైతే, ఈ న్యాయ తీర్పు గురించి మనకు ఎందుకు తలియలేదు? అక్కడ ఏమి జరగబోతున్నది? డా. లుట్సర్ వివరిస్తారు.

డా. ఎర్విన్ లట్జర్. : మంచిది. జాన్ – దీనిలో అనేక పొరపాటు అభిప్రాయాలు ఉన్నవి. ఉదాహరణకు, "కల్వరి సిలువ నా పాపాలకు పూర్తి పరిహారం చెల్లించింది కదా? అనగా, నేను క్రీస్తును విశ్వసించినప్పుడు, ఆయన నా పాపాలను సముద్రపు లోతుల్లో ముంచి వాటినిక గుర్తుచేసుకోనన్నాడు కనుక, లోకంలో నేనెలా జీవించినా నేరుగా పరలోకం వెళ్తానని" కొందరు నాతో చెబుతుంటారు.

చూడండి. ఇది చాలా పెద్ద పొరపాటు. ఎందుకంటే యేసు క్రీస్తు మన పాపములను క్షమించినందున మనం ఆయనకు చెందిన వారమనేది సత్యమే. దేవుని ఎదుట మన పాపాలు క్షమించబడినాయి. మనం పరలోకం లోకి వెళ్ళగలం. ఐతే, దీన్ని బట్టి న్యాయ పీఠం వద్ద దేవుడు మన పాపాల్ని పరిశీలించడని తలంచకూడదు.

ఇక్కడొక వచనం. రెండవ కొరింథీ, ఐదవ అధ్యాయం, పదవ వచనం చూడండి. "మంచినైననూ చెడ్డ నైననూ, దేహంతో జరిగించిన వాటి ఫలాన్ని పొందేలా, అందరం క్రీస్తు న్యాయ పీఠం ఎదుట నిలబడాలి" ఈ వచనం తోటి, మనం ఈ లోకంలో ఏవిధంగా జీవించినా దేవుడు మనలను పాపులుగా నిర్ణయించి శిక్షించడనే ఆశ పూర్తిగా తొలగిపోతున్నది.

ఆలోచించండి. అననీయ, సప్పీరాలను చూడండి. మనకు తెలిసినంతవరకు వారు క్రీస్తును నమ్మిన విశ్వాసులే. వారికి తీర్పు తీర్చబడింది. అపోస్తలులకార్యములు ఐదవ అధ్యాయం – అబద్ధం చెప్పినందున వారు మరణించవలసి వచ్చింది. వారు పరలోకానికి వెళ్లి, ఎందుకు మాకు ఇలాంటి తీర్పు తీర్చబడింది? కల్వరిలో మా పాపాలు కడుగబడ్డాయి కదా? అని అడిగారనుకోండి –

నిజమే, క్రీస్తు నందు విశ్వాసముంచడం ద్వారా వారి పాపాలు క్షమించబడ్డాయి. ఇననూ, దేవుడు పాపులకు తీర్పు తీరుస్తూనే ఉన్నాడు. దావీదు రాజు హత్యతో, వ్యభిచారంతో రెండు పాపములు చేసినందువలన, బెత్సెబాకు పుట్టిన బిడ్డ మరణించినట్లుగా – ఇదే న్యాయ తీర్పు. ఐతే, దావీదు పాపాలు క్షమించబడటం

విచిత్రంగానే ఉంది. దావీదు పరలోకంలో ఉన్నాడు. అవిదేయతను బట్టి దేవుడు మనకు ఇక్కడే తీర్పు తీర్చినట్లయితే, మనం యేసు క్రీస్తు న్యాయ పీఠం ఎదుట నిల్చునప్పుడు, దేవుడు మనకు తీర్పు తీరుస్తాడని చెప్పడంలోను, ఆ మాటను నమ్మడంలోను ఎలాంటి తప్పు ఉన్నట్లు నాకు అనిపించడం లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__**సరే, యేసు క్రీస్తు న్యాయ పీఠానికి మహా ధవళ సింహాసన తీర్పు అని చెప్పబడుతున్నదాని మధ్యన వ్యత్యాసమేమైనా ఉన్నదా? చెప్పండి.

**డా. ఎర్విన్ లట్జెర్. :** జాన్, బైబిలులో నిజానికి రెండు రకాల తీర్పులు ఉన్నాయనే సంగతిని చాలామంది గుర్తించడం లేదు. ఈ రెండింటిలో ఒక తెర్పునే మహా ధవళ సింహాసన తీర్పు అంటున్నాము. యేసు క్రీస్తును ఎన్నడు విశ్వసించకుండా మరణించిన సమస్త యుగాల ప్రజలందరూ. ఆయన్ను నమ్మిన వారందరూ ఇక్కడే ఉన్నారు. ఇలాంటి వారికి దేవుడు న్యాయ తీర్పు జరిగిస్తాడు. దురదృష్టవశాత్తు వీరు నరకానికి వెళ్ళాల్సిందే. ఐతే నరకం అందరికీ ఒకేలా ఉండదు.

అదేవిదంగా, పరలోకంలో జరిగే న్యాయ తీర్పును గురించి మేమిక్కడ మాట్లాడబోతున్నాము. ఇది క్రైస్తవుల కొరకైన న్యాయతీర్పు. యేసు క్రీస్తు న్యాయ పీఠం చర్చించబోయే అంశం, మనం క్రీస్తును విశ్వసించామా లేదా అనేది కాదు. లేక మనం పరలోకం వెలతామా లేదా అనేది కాదు. నిజానికి, నిజానికి, యేసు క్రీస్తు న్యాయ పీఠం ఎదుట నిలుచున్న మనమందరం పరలోకంలోనే ఉన్నామన్న మాట. ఐతే నరకం ఎలాగు, అందరికీ ఒకేలాగుండదో, పరలోకం కూడా అందరికీ ఒకేలా ఉండదు. అందరికీ వివధ రకాల బాధ్యతలు అప్పగించబడును.

ఐతే చాల మంది, క్రైస్తవులకు న్యాయ తీర్పు ఉన్నట్లయితే మేము చేస్తున్న సత్కార్యాలను కూడా పరిగణించాలని వాదిస్తున్నారు. ఐతే, రక్షణ పొందేందుకు మనం చేసిన సత్కార్యాలేవీ పనికి రావని

చెబుతున్నాను. మీరు విశ్వాసం ద్వారా కృపచేతనే రక్షించబడి యున్నాము. ఇది మా వలన కలిగినది కాదు. దేవుని వరమేనని బైబిలు చెబుతున్నది.

కనుక, ఈ కార్యక్రమంలో చూస్తున్న వారిలో కొందరు, తాము పరలోకం వెళ్తామా లేదా అనేదాన్ని, తాము ఈ లోకంలో చేసిన సత్క్రియలను బట్టి దేవుడు నిర్ణయిస్తాడని తలుస్తున్నట్లైతే, వారు పొరాబడుతున్నారని చెబుతున్నాను. విశ్వసించిన వారికందరికీ దేవుడు ఇవ్వ జూపుతున్న ఉచిత నిత్యజీవపు ఈవిని వారు చేతులు చాపి అందుకోవాలి. ఐనప్పటికీ, యేసును విశ్వసించిన తర్వాత కూడా క్రియల్ని బట్టి తీర్పు జరుగుతుంది.

ఐతే, జాస్, మేము ముందే చెప్పినట్లుగా, "మానవులముగా మా క్రియలు సదా తప్పుగానే ఉంటాయి కదా, ఎలా దేవుని తృప్తి పరచగలమని" కొందరు అడుగుతారు. దీన్లో, ఒక శుభవార్త ఉంది. రక్షింపబడుట అనగా, సత్క్రియల వలన రక్షింపబడతామని లేఖనం చెబుతున్నది. సత్క్రియలు దేవునికి ప్రీతిపాత్రమైనది. ఇది వాస్తవం. తర్వాత రాబోయే కార్యక్రమంలో మనం ఈ అంశాన్ని లోతుగా పరిశీలించబోతున్నాము. మనం ఎప్పుడూ తప్పు చేస్తామనేది వాస్తవమే. శుభవార్త ఏమనగా, క్రీస్తు మన క్రియల్ని దేవునికి ప్రీతిపాత్రమైనవిగా మారుస్తాడు. యేసు క్రీస్తు ద్వారా దేవునికి అంగీకారయోగ్యమైన ఆత్మ బలులను సమర్పించాలని బైబిలు గ్రంథం చెబుతున్నది. అందుకే, ప్రజలు విశ్వసిస్తే వారికి తగిన ప్రతిఫలం దొరుకుతుందని యేసు కచ్చితంగా చెప్పాడు.

ఉదాహరణకు, లూకా 14 లో ప్రత్యుపకారం చేసేందుకు మావద్ద ఏమీ లేవని, బీదలను, అంగహీనులను విందుకు పిలుచుకుని రమ్మని యసు చెప్పెను. నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారం

పొందుదువు అన్నాడు. కనుక, క్రియలకు దేవుడు ప్రతిఫలమిస్తాడు. మనం ఈ లోకంలో జీవించే విదానానికి తప్పక ప్రతిఫల ముటుందనే సంగతిని గుర్తించుకోవాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__** లాభాలను పొందడానికే క్రైస్తవుడు ఈ లోకంలో క్రీస్తునునుసరించి జీవిస్తున్నట్లైతే అది స్వార్ధమౌతుంది కదా? అది తప్పు కదా? ఐతే, ప్రభువు అది తప్పుకాదంటున్నాడు వినండి.

**డా. ఎర్విస్ లట్జేర్. :** చూడండి, జాస్. లాభాల కొరకు కాక కేవలం ప్రభువును ప్రేమించినందున ఆయన్ను సేవించకూడదా? అని అడుగుతుంటారు. ఇది భక్తి నిండిన మాట. నిజమే, మనకు ప్రతిఫలం లభించినా, లాభించకపోయినా, ప్రభువును మనం ఆరాదించవలసినదే. ఐతే అదంతా మన చేతిలో లేదు. ప్రతిఫలాన్ని దయచేయునది యేసు క్రీస్తు ప్రభువే. మనల్ని ఆశీర్వదించడమనేది దేవుని చేతిలోనే ఉంది. అందుకే క్రొత్త నిబంధన గ్రంధంలోనూ అనేకులు ఆశీర్వాదాల కొరకు ప్రభువును సేవించడాన్ని చూడ గలము. చూడండి. దేవుని సేవించడానికి ఒక కారణం మనలో ఉన్న స్వార్ధం. మిమ్మల్నొక ప్రశ్న అడుగుతున్నాను. దేవుని తృప్తి పరచాలని ఆశపడుతూ, ఆయనను సేవించడం తప్పా? ఆయన్ను తృప్తి పరచడం చాలా ముఖ్యమని మీరు గుర్తిస్తారనుకుంటున్నాను. నేనిప్పుడు దాన్ని గురించే ఆలోచిస్తున్నాను. జాస్, క్రీస్తు కళ్ళలోకి చూడడాన్ని ఊహించండి “బాగా చూశావని” ఆయన మెచ్చుకోవాలి.

అపోస్తలుడు పౌలు మాటల్ని వినండి. ఇది చాలా ముఖ్యమైన అంశం. దీన్ని మొదటే సూచించాము. ఐనా, మరింత స్పష్టంగా అర్ధంచేసుకోనేందుకు ఆవచానాన్ని చదువుతున్నాను. రెండవ కొరింథీ 5:10 లో – అందరం క్రీస్తు న్యాయ పీఠం ఎదుట ప్రత్యేక్షం కావలయునని చెప్పాడు. దేహమందున్ననూ, దేహమును విడిచిననూ ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల అపేక్షించు చున్నామన్నాడు. మనమందరం క్రీస్తు న్యాయ పీఠం

ఎదుట ప్రత్యేక్షం కావలెను. తర్వాత, మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నామన్నాడు.

పలువురు దీన్ని గురించి, "అపోస్తలుడైన పౌలు క్రైస్తవేత్తరుల గురించి చెబుతున్నాడని వ్యాఖ్యానించారు." ఐతే, అతడు, మనల్ని గురించే చెబుతున్నాడు. మనం ఈ సంగతుల నన్నిటినీ సమతూకంలో పెట్టి ఆలోచించి యేసు క్రీస్తు న్యాయ పీఠం ఎదుట నిల్చునేందుకు మనం భయపడవలసిన పని లేదని గ్రహించాలి. ఐనప్పటికీ, క్రీస్తు రెండవ రాకడను గురించి, సిగ్గుపడకుండా మనం జీవించాలని యోహాను చెబుతున్నాడు.

నేనేం చెబుతున్నాను? ఇదిగో వినండి. యేసు క్రీస్తును తృప్తి పరచడమే మన ముఖ్యమైన బహుమతని గుర్తించినంతవరకు, ఆశీర్వదాల నందించి యేసును సేవించడంలో ఎలాంటి తప్పు లేదు. దీన్ని మనసులో ఉంచుకుని, బైబిలులో ప్రజలు దీవెనల ద్వారా ప్రోత్సహించబడిన సందర్భాలను గమనించండి. యేసు ప్రోత్సహించబడ్డాడా? ఎందుకు? యేసు తన ఎదుట ఉంచబడిన ఆనందం కోసం సిలువను సహించాడు.

దేవుడు దేనికి శిల్పియూ, నిర్మానకుడునై యున్నాడో పునాదులు గల ఆ పట్టణము కొరకు అబ్రహాము ఎదురు చూసాడు. హెబ్రీ పత్రిక పదకొండవ అధ్యాయాన్ని చదివి చూడండి. తనకు లభించబోయే బహుమతిని బట్టి మోషే ప్రోత్సహించబడినాడు.

నేను వ్యర్థముగా పరుగేత్తలేదని నాకు అతిశయం కలుగునని పౌలు చెప్పాడు. కనుక ఈ కారనాలన్నిటిని బట్టి మనం సేవకు ప్రోత్సహించబడాలి. నిజానికి, "ఇక్కడ విశ్వాస జీవితం గడిపి భవిష్యత్ లోకంలో వీలైనంత ఎక్కువ సంతోషాన్ని పొందాలని ఆశిస్తున్నానని ప్రఖ్యాత వేదాంత పండితుడు జోనాతాస్ ఎడ్వార్డ్ తెలియచేసాడు". ఇది స్వార్థంతో చెప్పిన మాట కాదు. అతడు యేసును తృప్తి పరచాలను కున్నాడు. మీరు కూడా దానినే ఆశించాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:__ ఇక్కడ మీకొక ప్రశ్న. విశ్వాసంలో జీవించినందుకు దేవుడు ప్రజలకు దీవెనలివ్వదలిస్తే, ఇన్ని సత్కార్యాలకు ఇంత జీవిస్తాననే విధంగా ఈ పని జరుగుతుంటుందా? జరగదనేదే జవాబు. మనం అనర్హులమైనప్పటికీ అధిక మోతాదులో ప్రతిఫలం లభిస్తుందని ప్రభువు చెబుతున్నాడు. వినండి.

డా. ఎర్విన్ లట్జెర్. : చూడండి, మనం ప్రతి ఫలాన్ని గురించి మాట్లాడుతున్నప్పుడు ఇన్ని రోజుల పనికి ఇంత జీతమివ్వాలని ఇక్కడ చెప్పడం లేదనే సంగతిని గమనించాలి. ఇది నెల కిచ్చే జీతంకాదు. మనం సంపాదించగలిగిన దాని కంటే అధికంగా దేవుడిస్తాడని బైబిలు బోదిస్తున్న సంగతి మీకు తెలుసా? నిజానికి, మేము ముందే చెప్పినట్లు, ఇక్కడ వేతనమనగా మనం చేసిన పనికి మామూలుగా జీతం పుచ్చుకోవడం వంటిది కాదు. తండ్రి తన కుమారులకిచ్చేందుకు ఇష్టపడతాడు.

దేవుడెందుకు తనను సేవించే అవకాశాన్నిచ్చాడో చెప్పబోతున్నాను. వినండి. మనం మరింత పెద్ద బాధ్యతను తీసుకోగాలమో లేదో పరీక్షిస్తున్నాడు. నిజమే, దేవుని ప్రేమిస్తున్నందున ప్రేరేపించబడుతున్నాం. కనుక, ఆయన్ను త్రుప్తి పరచాలని అనుకుంటున్నాం. సృష్టికర్త మనల్నెలా మార్చాలని అనుకుంటున్నాడో అలా మారాలనుకుంటున్నాం. అదే మన ప్రోత్సాహం. ఆవిధంగా జీవిస్తే, విశ్వాసులకందరికీ దేవుడివ్వ దలచిన ఆశీర్వాదాలు మనకు కూడా లభిస్తాయి. కనుక దేవునిపట్ల మనకున్న విశ్వాసాన్ని నమ్మకత్వాన్ని నిరూపించే సువర్ణవకాశంగా ఈ ఆశీర్వాదాల్ని మనం తలంచాలి. ఈ ప్రతిఫలాన్నే కాక ఇంకా ఎన్నింటినో మనం క్రీస్తు న్యాయ పీఠం ఎదుట వదలుకోవాల్సివచ్చే అవకాశమున్నది. అధికంగా పొందే అవకాశం కూడా ఉన్నది. దీనివలన నిత్య ఫలితాలను గమనించినప్పుడు, మీకు ఈ అంశాన్ని గురించిన పూర్తి అవగాహన కలుగుతుంది.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:__**ఇప్పుడు మరొక ప్రశ్న – యేసు క్రీస్తు న్యాయ పీఠం గురించి మాట్లాడుతున్నప్పుడు. క్రీస్తు విశ్వాసులకు ఇవ్వబడిన కిరీటాలను వారు ప్రభువు పాదాలవద్ద సమర్పిస్తారు కదా, కనుక యేసు క్రీస్తును మనం అంగీకరించిన తర్వాత, ఇక ఏవిధంగా జీవించినా పర్వాలేదా? అనేది ప్రశ్న. అలా జీవించకూడదు. వినండి.

**డా. ఎర్విన్ లట్జేర్. :** జాస్, ఇలా అడిగిన వారందరికీ ఇచ్చేందుకు నావద్ద డబ్బులుంటే బాగుండేది. “మనం యేసు క్రీస్తు పాదాల వద్ద మన కిరీటాలను సమర్పించబోతున్నాం కదా? అందువలన, నేను ఈ లోకంలో ఎలా జీవించినా దానివలన ఎలాంటి తప్పు లేదని చెబుతున్నారు. నిత్యత్వంలోకి వెళ్ళిన పదినిమిషాల తర్వాత చేసిన పాపాలన్నిటినీ మరిచి పోతాను” ఆపైన మొత్తం వెలుగు జీవితమే కనుక సమస్య లేదని చెబుతారు. రెండు సంగతుల్ని చెబుతాను. మొదటిది, ఇక్కడ మీరు జీవించిన విధానానికి ఫలితాన్ని అనుభవించాలి. నిత్యత్వంలోకి వెళ్ళిన పదినిమిషాల తర్వాత కూడా ఇక్కడ మీరు క్రీస్తు కోసం జీవించారా లేదా అనేది గణించబడుతుంది. ఇది చాలా ముఖ్యాంశం. ఐతే, రెండవది, ప్రతి ఫలాలనేవి, క్రీస్తు పాదాలవద్ద సమర్పించే పతకాలు కావు. నిజమే, కిరీటాలనైతే సంతోషంగా క్రీస్తు పాదాల వద్ద ఉంచుతాం. దాన్ని గురించి వాదించడం లేదు. ఐతే మనకివ్వబడిన కిరీటాలు బహుమతులు కావు.

సరే, నీతి కిరీటాన్ని గురించి అపోస్తలుడైన పౌలు కొన్నిసార్లు తన పత్రికలలో బోధించాడు. తర్వాతి కార్యక్రమంలో మనం రకరకాల కిరీటాలను ధరించుకునే అవకాశమున్నదనే అంశాన్ని పరిశీలించబోతున్నాం.

ఇక్కడ మాకు ఒక ముఖ్యాంశాన్ని వివరిస్తున్నాను. ఈ బహుమతులనేవి మనకు భవిష్యత్తులో ఏర్పడే బాధ్యతలు సదవకాశాలు. నిజమే, కిరీటాలు దొరికితే, క్రీస్తు పాదాలవద్ద సంతోషంగా ఉంచుతాం. మనం

నిత్యకాలం పరిపాలిస్తామని బైబిలు చెబుతున్నది గనుక క్రీస్తు ఆ కిరీటాలను మళ్ళీ మనకే ఇచ్చేస్తాడు. ఐతే, బహుమతులు కిరీటాలకు సమానమైనవి, వాటిని క్రీస్తు పాదాల దగ్గర ఉంచుతాం గనుక వాటికి ప్రాధాన్యత లేదనే ఆలోచనను మనసులోంచి తొలగించండి. అవి చాలా, చాలా ముఖ్యమైనవి. క్రీస్తు ఎదుట నిల్చుని నీ జీవితాన్ని మొత్తంగా సమర్పించుకుంటావు. మంచిపైననూ, చెడ్డపైననూ దేహంతో జరిగించిన పనుల ఫలాన్ని పొందుతామని బైబిలు చెబుతున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:__**"నేను క్రైస్తవుడనే ఐతే నేను క్రీస్తు పట్ల తగినంత భక్తిగా జీవించడం లేదు. కనుక నిమ్మదిగా పరలోకంలోకి దూరి వెనుక బెంచిలో కూర్చుంటాను". అని మనసులో మీరు తలుస్తున్నారేమో. ఐతే అలాంటిది వీలు కాదని చెబుతున్నాను. వినండి.

**డా. ఎర్విన్ లట్జర్. :** చూడండి, జాన్, ఒకాయన నాతో, "నేను క్రైస్తవుడనే, ఐతే క్రీస్తు కోసం జీవించడం లేదు. పరలోకంలోకి వెళ్లి వెనుక బెంచిలో కూర్చున్నా నాకు సంతోషమే అన్నాడు" ఇది చాలా భక్తిగల మాటలా ఉంది కదా? ఐతే నేను, "నీవు యేసు క్రీస్తును తృప్తి పరచనందువల్లనే వెనుక బెంచిలో కూర్చోవలసి వచ్చిందేమో. నిన్ను ముందు బెంచిలో కూర్చోపెట్టాలని అనుకున్నా, నీ పాపం వలన వెనుక బెంచికి వెళ్ళాల్సి వచ్చిందేమో" అన్నాను.

చూడండి, క్రీస్తుతో మనకున్న సంబంధాన్ని బట్టి, మనకోసం రక్తాన్ని చిందించిన రక్షకుడిని మనం తృప్తి పరచామా లేదా అనేదాన్ని బట్టి న్యాయ పీఠం ఎదుట మనకు తీర్పు తీర్చబడుతుందని గుర్తించాలి. ఇదే సమస్య. నా అనుభవంలో పలువురు, "నాకు పరలోకం వెళ్ళినప్పుడు చిన్న పూరిల్లు దొరికినా చాలు అని చెప్పుట విన్నాను గాని, వారీ లోకంలో చిన్న పూరింటితో తృప్తి పడటం లేదని అనుభవంలో తెలుసుకున్నాను.

వీలైనంత పెద్ద విలాస గ్రహాల్ని, ధనాన్ని సంపాదించుకోవాలని ఆశిస్తున్నారు. ఇది ఆశ్చర్యం కదా?" పరలోకంలో చిన్న పూరిల్లు చాలుననే వీరు ఇక్కడ భవనాన్ని ఆశిస్తున్నారు.

ఒక విషయం గమనించండి స్నేహితులారా, యేసు క్రీస్తు న్యాయ పీఠానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నది. రాబోవు కార్యక్రమాలలో దేవుడు మనలో ఏయే గుణాలను వెతికి, ఏవిధంగా పరిశీలిస్తడనే అంశాన్ని గురించి చర్చించబోతున్నాము.  ఇక్కడ చేసిన పాపాలకు పరలోకంలో ఎలా శిక్ష నిర్ణయించ బడబోతుందనే ప్రశ్నలకు కూడా జవాబుల నివ్వబోతున్నాము. "మనలో ప్రతి వాడు తన్ను గురించి లెక్క ఒప్పగించవలెను" అని రోమా పత్రిక చెబుతున్న సంగతి గుర్తించండి.

నేనెప్పుడు పాడిన కోయర్ తోకలిసి పాడుతుంటాను ఆరాధనలో కలిసి పాడతాను. నేనెన్నడూ ఒక్కడనే పాడలేదు. ఐతే క్రీస్తు న్యాయ పీఠం ఎదుట పెద్ద బృందంతో కలిసి నిల్చోమనే సంగతి తెలుసుకోండి. మరొకరి వెనుక దాక్కోవడం కుదరదు. లేదా మంచి లాయర్ మీకోసం వాదిస్తాడని అనుకోకండి. అక్కడ మీరు క్రీస్తు మాత్రమే. మీతోటి మీరు చేసిన పాపాల వివరాలు ఇది భయంకరమైనదే. ఐతే దీనిలో ఆదరణ కూడా లభిస్తుందనే అంశాన్ని రాబోతున్న కార్యక్రమాలలో మేము వివరించబోతున్నాము.

గుర్తించుకోండి. అందరూ దీన్ని అనుభవించాలి. అందరం ఆయన ముందు నిల్చోవాలి. అందరం క్రీస్తును చూడబోతున్నాం. క్రీస్తు మనకు ఈవులను ఇచ్చినప్పుడు ఆయన ఔదార్యాన్ని చూసి ఆశ్చర్యపడతాం. కనుక ఆయనే రక్షకుడని నమ్మి ఆయనను అనుసరించకపోయినట్లైతే మీరు సత్క్రియలతోటి రాలేదని ఈ రోజు తెలుసుకోండి. మీ పాపంతో ఆయన్ను కలుసుకున్నారు. మీరు ఆయనకు బిడ్డలుగా మారిన తర్వాత క్రీస్తుకు ప్రీతిపాత్రులుగా జీవిస్తూ, ఏదో ఒకరోజున మిగతా వారందరితో కలిసి క్రీస్తు న్యాయ పీఠం ఎదుట తీర్పుకు నిలువబడతారు. మన పాపాలు బైటపడతాయి. అది సత్యం తెలిసే సమయం. అంతేకాక అందరం దేవునిచే

మెచ్చుకొనబడతామని బైబిలు చెబుతున్నది. మనలో ఉన్న పదో మంచి గుణాన్ని బట్టి మనల్ని ఆయన మెచ్చుకుంటాడు. ఎవడు, ఒకనికి గిన్నెడు చన్నీళ్లిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని యేసు చెప్పాడు. మీరు దీన్ని పూర్తిగా చూడాలని ఆశిస్తున్నాను. ఎందుకంటే క్రీస్తు న్యాయ తీర్పు దినాన్ని గురించి ప్రజలడుగుతున్న అనేక ప్రశ్నలకు మేము జవాబుల నివ్వబోతున్నాము. ఈనాటి మీ జీవిత విధానం, నిత్యత్వంలో మీరుండబోయే జీవితానికి మిమ్మల్ని సిద్ధపరుస్తున్నదని గుర్తించుకోండి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: <u>   :</u>** మీ పాపలతో క్రీస్తు ఎదుట నిల్చోవాల్సి వస్తున్నదని భయపడుతున్నట్లైతే, బైబిలు ఒక ఉపయోగకరమైన సలహా నిస్తున్నది. వినండి.

**డా. ఎర్విన్ లట్జర్. :** సువార్తలలోని శుభ సందేశామేమితో తెలుసా? ఈ కార్యక్రమమును చూస్తున్న వారిలో కొందరు, “మేము చాలా పాపములు చేసామని చెబుతున్నారేమో”, క్రీస్తు పాపుల కొరకు మరణించాడని గుర్తించుకోండి. మన పాపాలు మనల్ని దేవునికి దూరపరచ కూడదు. అవి మనల్ని దేవుని వద్దకు చేర్చాలి, క్రీస్తులోనే మనకు రక్షణ ఉన్నది. దేవుడు కూడా క్షమించలేనన్ని పాపాలను చేశానని మీరనుకుంటన్నట్లైతే, ఒక సంగతి వినండి. దేవుని సన్నిధిలో మీరు నిల్చోడానికి కావలసిన పనులన్నిటినీ యేసు చేశాడని మీరు నమ్ముతున్నట్లయితే, రక్షణ లభిస్తుంది. నిత్య నరకంలోనికి మీరిక త్రోయబడరు. దీన్ని కచ్చితంగా చెబుతున్నాను. క్రీస్తును నమ్మినందున మనం క్షమించబడినాము. ఇది క్రియల వలన జరగలేదు. మన హృదయాల్లోంచి దేన్నో ఒక దానిని తీసి, “దేవా, దీన్ని నీకు సమర్పిస్తున్నామని”చెప్పడం వంటిది కాదిది. ఎందుకంటే మనందరి హృదయాల్లోంచి వచ్చే ప్రతీదీ పాపంతో నిండినదే. క్రీస్తు వద్దకు వినయంతోటి రావాలి. ఆయన్ను రక్షకునిగా అంగీకరించాలి. మనం ఆయన బిడ్డలుగా మారుతాం. నేను నా బిడ్డల ప్రవర్తనను

పరిశీలించి, అవసరమైతే వారిని క్రమశిక్షణలో పెట్టినట్లుగా, దేవుడు మనల్ని పరిశీలించి చూసి న్యాయ తీర్పు నిస్తాడు. ఈ రోజు కార్యక్రమంలో మనం చర్చించిన ముఖ్యమైన అంశం ఇదే.

కనుక అందరు రక్షణ పొందగలరు. క్రైస్తవుడవైన నీవు క్రీస్తు కొరకు జీవించకపోయినట్లైతే, ఈ రోజు పశ్చాత్తాపంతో విశ్వసించి విధేయత చూపితే, దేవుడిచ్చే ఆశీర్వాదాలను అందుకుసేలా నీవు పనులు చేయ్యగలవని తెలుసుకో. ఎందుకంటే యేసు క్రీస్తు ఉదారుడు మనకు తీర్పు తీర్చే వ్యక్తి మన రక్షకుడు, మనకు సోదరుడనే సంగతి మరిచిపోకండి. ఇది యేసు క్రీస్తు కోసం జీవించండి. ఎందుకంటే మనం ప్రేమించిన యేసుకు లెక్క అప్పగించాల్సి ఉన్నది.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org